# 19న గురుకుల కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్ ప్రవేశ పరీక్ష

### ప్రిన్సిపాల్ మూడు రమేష్ నాయక్



**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గేఉరుకుల విద్యాసంస్థల పరిధిలోని కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 19 వ తేదీ (ఆదివారం) జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ మూడు రమేష్ నాయక్ తెలిపారు.పరీక్ష ఉదయం 10.00 గంటలకు నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడుతుంది అని వారు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ట్రైబల్ వెల్ఫేర్ గుకుల పాఠశాల అధికారి వెబ్‌సైట్‌లో తమ హాల్ టికెట్లును ముందుగా డౌన్‌లోడ్ చేసుకోని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోని అవసరమైన పత్రాలను తీసుకురావాలని ఆయన కోరారు. ఈవిషయాన్ని దామరవంచ గురుకుల పాఠశాల మురియు కళాశాల ప్రిప్సిపాల్ మూడు రమేష్ నాయక్ తెలిపారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 18 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# స్వతంత్ర భారతావనిలో దళితులపై ఆగని అకృత్యాలు



మెయిన్‌లో

## తేజస్వి సూర్య వ్యాఖ్యలపై
# ఎంపి తీవ్ర ఆగ్రహం

### కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పార్లమెంట్‌లో గళమెత్తిన వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ:** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై కేంద్ర ప్రభుత్వంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణపై బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.తెలంగాణ అభివృద్ధిని ఇండియా–పాకిస్తాన్ విభజనతో పోల్చడం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు. తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల త్యాగాలను అవమానించేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఏళ్ల పోరాట ఫలితమని, ప్రజల భావోద్వేగాలను గౌరవించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పాటును "బ్లాక్ డే"గా పేర్కొంటూ వస్తున్న బీజేపీ, ఎన్డీఏ కూటమి వైఖరిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలను కొనసాగిస్తే తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని హెచ్చరించారు. హోంమంత్రి అమిత్ షా దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారని, అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో పెరుగుతున్న సీట్ల గురించి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని కడియం కావ్య అన్నారు. దేశ జీడీపీకి దక్షిణాది రాష్ట్రాలు గణనీయమైన వాటా అందిస్తున్నప్పటికీ, డిలిమిటేషన్ ద్వారా అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలను కచ్చితంగా అమలు చేసిన రాష్ట్రాలే ఇప్పుడు నష్టపోతున్నాయని విమర్శించారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### రైతు భరోసా నిధులు జిల్లా నుండి విడుదల
### ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే రైతు భరోసా రెండో విడత నిధులను ఈనెల 20న ఈ జిల్లా నుండి ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ నెల 20వ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సాయంత్రం 4 గంటలకు మేడిగడ్డ, కాళేశ్వరం సందర్శించనున్నారని తెలిపారు. అనంతరం కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించే కార్యక్రమంలో రైతు భరోసా రెండో విడత నిధులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులతో కలిసి జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల సాధనే ప్రధాన లక్ష్యంగా టీజీ జేఏసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెంకటాపూర్ మండలంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఉద్యోగులు తమ కార్యాలయాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేసి తదనంతరం ఉద్యోగ,ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వెంకటాపూర్ మండల తహసీల్దార్ గిరిబాబు కు మెమోరాండం సమర్పించనైనది.ప్రధానంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలలో రెండవ పిఆర్సిని వెంటనే అమలుచేయాలనీ, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదలచేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ,జీపీఫ్, సరెండర్, మెడికల్ బకాయిలు వెంటనే విడుదలచేసి రాష్ట్రములోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలు చేయాలనీ,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ మెమోరాండంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టి ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు అడిచెర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్,ఎస్ టి యు మండల బాధ్యులు శ్రీనివాస్,సతీష్ తపస్ మండల అధ్యక్షుడు నల్లా రాజిరెడ్డి రాష్ట్ర సెక్రెటరీ సల్లగొండ పద్మాకర్ రెడ్డి ఎన్జీవో మండల బాధ్యులు సనప రవి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుందూరు సుబ్బారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు డి పూర్ణిమ, పి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కే కిషోర్ బాబు, ఎస్ రవి, జూనియర్ లెక్చరర్ సంఘ బాధ్యులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు బి రాజేందర్, కె నరేష్, ఏ శ్రీనివాస్, ఎం రేవతి, ఏ స్రవంతి, డి స్రవంతి,టి సంధ్యారాణి,వి రాజేంద్రం, స్ శ్రీనివాస చారీ, ఎం ఐ స్ కోఆర్డినేటర్ స్ కరుణాకర్, ఐఈఆర్ టీ గంగాధర్, పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ సంధ్యకు రూ.30వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్కుమార్ గౌడ్ అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు రాజును ఆయన పరామర్శించడం జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన లైన్‌మెన్ తిరుమలరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సందీప్, తమ్మడపల్లి సర్పంచ్ రాజు, నాయకులు బాలరాజు, కృష్ణ, ఇస్మాయిల్, రమేష్, మధు, తెలిపారు.

## మద్దులపల్లిలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు, ప్రయాణికులకు ఆమె స్వహస్తాలతో తాగునీటిని అందజేశారు. వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. వివిధ గ్రామాలకు వెళ్లే వారికి దాహార్తి తీర్చడంలో చలివేంద్రం ఎంత గానో సహాయపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వాతి, ఉపాధ్యాయులు సదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ చేరాలు ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను వివరించారు.సుమారు 100 మందికి పైగా గ్రామస్తులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రమాణం చేశారు. గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.హెల్మెట్‌ను ధరించడం వల్ల వారి ప్రాణాలకు, బంగారు భవితకు రక్షణ కల్పించిన వారమవుతామన్నారు.మనం ధరించే హెల్మెట్ వల్ల అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకం కావచ్చుఆ ప్రమాదం నుండి మనల్ని రక్షించేది ఒక్క హెల్మెట్ మాత్రమేనాని అన్నారు.మీరు వాహనంపై బయటకు వెళ్ళినప్పుడు.. ఇంటి వద్ద మీ కోసం మీ భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారని మర్చిపోవదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి గారు,గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవినాయక్ గారు,రిలీఫ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రమేష్,గ్రామ పెద్దలు, యువకులు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఫౌండేషన్‌తో మరిన్ని సేవలు..





**ప్రజాపక్షం/నడికూడ :** పోచంపల్లి ఫౌండేషన్ నడికూడ మండల పరిధిలోని కౌకొండలో నిర్వహించిన నడికూడ మండల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని పులిగిల్ల విజేతకు ట్రోఫీ,మెడల్స్ తో పాటు 30 వేల రూపాయల నగదును,నడికూడకు రన్నర్ అప్ ట్రోఫీ, మెడల్స్ తో పాటు 20 వేల నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలు స్ఫూర్తిని గ్రామ గ్రామానికి సత్సంబంధాలు,ఒక ఫ్రెండ్ షిప్ ను ఇస్తుందని ఈ ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న ఏడు జట్లకు క్రికెట్ కిట్ అందజేస్తానని రాబోయే రోజుల్లో మన మండలం నుండి పేద పిల్లలకు చదువుకు సాయం అందజేస్తానని కౌకొండ ఏరియాలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ను తీసుకువచ్చి ఉపాధి కల్పించే ఆలోచన చేస్తానని కౌకొండ గ్రామాభివృద్ధికి నా ఎమ్మెల్సీ ఫండ్ నుండి 20 లక్షలు ఇస్తానని తెలిపారు.గెలుపెందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పరకాల,నడికూడ మండలాలలో మరికొన్ని గ్రామాల్లో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌకొండ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్,పోచంపల్లి ఫౌండేషన్ కన్వీనర్ చందా కుమారస్వామి,సర్పంచ్ దోగ్గేల కుమారస్వామి,ఉప సర్పంచ్ భుజంగారావు,ముక్కెర రాజు, మచ్చ రవీందర్,అశోక్, సతీష్,శరత్ బాబు,మల్లికార్జున్,ప్రశాంత్ రెడ్డి, జైపాల్,గణపతి రెడ్డి,వెంకన్న సాంబ శివరెడ్డి,కర్ణాకర్, నగేష్,రాకేష్,రేవంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో 18 మంది విద్యార్థులు చేరిక



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో 18 మంది విద్యార్థులు 6వ తరగతిలో జాయిన్ అయినట్లు పాఠశాల హెచ్‌ఎం సీతామయ్య తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి గ్రామంలో ఉపాధ్యాయులందరు కలిసి ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకు పాలు, అల్పాహార కార్యక్రమం అమలుపరుస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవ్, ఆరోగ్యరెడ్డి, సంపత్‌కుమార్, రవీందర్‌రెడ్డి, ఉమా మహేశ్వరి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆటలో ఓడినా..సాయంగా నిలిచారు



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండల పరిధిలోని కౌకొండ గ్రామా శివార్లో పోచంపల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నడికూడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో జీవీఎల్ నడికూడ టీమ్ ఆటగాళ్లు రన్నర్ ఆప్ గా నిలిచి ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ,20,000 రూ.లు స్వీకరించి నడికూడ మండల కేంద్రానికి చెందిన పేద కుటుంబానికి చెందిన గోనెల మౌనిక కుటుంబానికి వారికి వచ్చిన ప్రైజ్ మనీలో సగం 10,000 రూపాయలను అందజేశారు.వీరి సాయ గుణాలకు,ఇటు క్రీడలలో ఓడిన పేద కుటుంబానికి నగదు చేయూతనివ్వడం పట్ల మండల ప్రజానీకం పలువురు జీవిఎల్ నడికూడ టీమ్ ఆటగాళ్ల సేవా సాయం స్ఫూర్తిని అభినందించారు.ఈ10,000 రూపాయల నగదును గోనెల మౌనిక కూతురు నందిని పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేస్తున్నట్లు జివిఎల్ ఆటగాళ్లు తెలిపారు.వీరి స్ఫూర్తి,సాయం పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఎవరిని వరించునో నడికూడ మండల అధ్యక్షుడి పదవి?

**ప్రజాపక్షం/నడికూడ :** పార్టీకి మండల అధ్యక్షులు ఉంటేనే మండలంలో పార్టీ కార్యకలాపాలు ముందుకు సాగుతాయి. నాయకుల కార్యకర్తల యూత్ నాయకుల అభిప్రాయాలను తీసుకొని పై అధిష్టానం దృష్టికి తెలియజేస్తూ,మండలంలోని సమస్యలను చక్కదిద్దుకుంటూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకుపోవడం తెలిసిందే..హనుమకొండ జిల్లా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లేకపోవడం నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు సమస్యలను ఎవరితో చర్చించుకోవాలో అనే సందిగ్ధంలో ఉన్నారని సమాచారం.గత బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోవడంతో ఇప్పుడు ఆ పదవి ఖాళీగా ఏర్పడింది.ఇప్పుడు ఆ పదవిని ఎవరిని వరించునో అని పలువురు ఆశవహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మండల అధ్యక్షుడి రేసులో పలువురు ఆశావహులు ఎదురుచూస్తున్నట్లు సమాచారం.బిఆర్ఎస్ పార్టీ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎవరి పేరు ప్రతిపాదించి మండల అధ్యక్షుడిని ప్రకటిస్తారో అనేది ఆసక్తికరంగా మండలంలో బిఆర్ఎస్ నాయకుల,యూత్ నాయకులు ఎదురుచూపు చూస్తున్నారు.

## క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందిస్తే బ్రతుకుతారు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదం జరిగిన గంటలోపు క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తే క్షతగాత్రులు జీవించే అవకాశాలు అధికమని ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు తెలిపారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం 5వ రోజు సందర్భంగా శుక్రవారం రోడ్డు ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనపై ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట అయిన "గోల్డెన్ అవర్"లో బాధితులకు అందించే వైద్య సహాయం ప్రాణాలను రక్షించడంలో ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. అదేవిధంగా సీపీఆర్ పద్ధతిని ప్రత్యక్ష ప్రదర్శనతో చూపించి, సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. గుండె ఆగిన సందర్భాల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరంగా వైద్యులు వివరించారు.అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న "రాహ్‌వీర్" పథకం, "పీఎం రాహత్ పథకాలపై పోలీస్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు ట్రాఫిక్ సత్యనారాయణ, నర్సింహా రావు,హనుమకొండ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వరంగల్, హనుమకొండ, కాజీపేట, సీతారెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు హనుమకొండ ఇన్స్పెక్టర్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ మరియు లా & ఆర్డర్ విభాగాలకు చెందిన సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** నేడు 18–04–2026 శనివారం రోజున, మండల కేంద్రం లోని దీప్తి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు బీ ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడిందని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ చౌదరపల్లి శేఖర్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కార్యకర్తల సమావేశానికి, స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరవుతున్నట్లు వారు తెలిపారు. సమావేశానికి నూతనంగా ఎన్నికైన బిఎల్ఏ లు ఇన్చార్జులు, నూతనంగా ఎంపికైన సర్పంచులు, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, మహిళా నాయకురాలు, వివిధ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

## బాధితునికి ఎల్ఓసి మంజూరు

**స్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానిక చెందిన కాల్వ శంకరయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ వైద్యం కోసం అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట ఐటి పరిశ్రమల శాఖ మంత్రిదుద్ధిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించి సహాయం కోరగా బాదితుడి పరిఇస్థితి తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్పందించి చికిత్సకోసం 2లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి మంజూరు చేసారుఈ సందర్భంగా తమకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు బాదితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**ప్రజాపక్షం/గణపురం:** ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని శుక్రవారం టిజిఈ. జేఏసీ. ఆధ్వర్యంలో తహసిల్దార్ ఏ. రాజేశ్వరరావు కు వినతి పత్రం అందించారు. అపరిష్కృతంగా ఉన్న టువంటి ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులు మరియు రెండవ పిఆర్సి మరియు సిపిఎస్ రద్దు మొదలైన వాటితో పాటు 64 డిమాండ్ల సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల శాఖ గణపురం పక్షాన పిఆర్టియు మండల అధ్యక్షులు బిల్లా రఘునాథరెడ్డి యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గోస్కుల వీరన్న, సిపిఎస్ యూనియన్ ఎండి దిల్షాద్ డిటిఎఫ్ రాంబాబు తహసిల్దార్ కార్యాలయం నుండి డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శ్యాం సుందర్ సుభాష్, ఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దూలం కుమారస్వామి గౌడ్, వివిధ సంఘాల ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన మండల మీసేవ ఆపరేటర్లు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం ఇటీవల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వరరావు ను శుక్రవారం గణపురం మండల మీసేవ ఆపరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాసిల్దార్ అడ్లూరి రాజేశ్వరరావు మాట్లాడుతూ గవర్నమెంట్ నిర్దేశించినటువంటి రుసుము కంటే అదనంగా తీసుకోవద్దని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా పనులను చేసి ఇవ్వాలని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, ఆర్ఐలు దేవేందర్, రైమత్ పాషా,టీఎంఏ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ సిరికొండ రామారావు, మీసేవ గణపురం మండల కన్వీనర్ లావుడియా వినోద్ కుమార్,పాలకుర్తి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య చనిపోతే మరో వివాహం చేసుకోకూడదా..?

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మోహన్ శర్మ పై గురువారం మండల బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు చేయడం పట్ల దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో వివరణ ఇస్తూ, గతంలో తన భార్య చనిపోయిన తర్వాత తాను మరో వివాహం చేసుకుని సహజీవనం చేస్తున్నానని అయితే ఆ విషయం తెలియకుండా బిఆర్ఎస్ నాయకులు వారి ఇష్టానుసారంగా తనపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.భార్య చనిపోతే మరొక వివాహం చేసుకోకూడదా? అని ఆయన ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాళ్ళ నాయకుడు తనను పిలిచి మరి దేవస్థానం చైర్మన్ పదవి ఇచ్చిన సమయంలో ఈ విషయం గుర్తుకు రాలేదా..? అని ఆయన ప్రశ్నించారు. నాడు బిఆర్ఎస్ హయాంలో ఆలయ చైర్మెన్ పదవిలో ఉంటే సంసారం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మా నాయకుడు చైర్మెన్ పదవి ఇస్తే వ్యభిచారమా..? అంటూ ఎద్దేవా చేశారు. తన పట్ల బిఆర్ఎస్ నాయకులు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా తమ ఇష్టానుసారంగా పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై మోహన్ శర్మ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంట్లో ఉన్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్న మీరు ఆత్మ విమర్శ చేసుకోవాలంటూ బిఆర్ఎస్ నాయకులపై కాళేశ్వరం ఆలయ చైర్మెన్ మోహన్ శర్మ పలు విమర్శనాస్త్రలు గుప్పించారు.

## డయాలసిస్ సెంటర్ మంజూరికి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/కమలాపూర్:** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం లోని డయాలసిస్ రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళి డయాలసిస్ చేసుకోవలసి రావడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించి, కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హస్పటల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా డయాలసిస్ సెంటర్ మంజూరుకి ప్రతిపాదించిన నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ పోలీస్ శాఖ వారు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన, ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు చేయవలసిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మొండెద్దుల నాగరాజు, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, చెరిపల్లి రామచంద్రం, గట్టు శ్రీధర్, ఆకినపల్లి బిక్షపతి, మిట్యాల శ్రీనివాస్, ఆకునూరి సాంబయ్య, పరశురాములు మౌటం రమేష్, గణేష్, డాక్టర్ రాజు, పుల్ల శోభన్, చేరాల రోహిత్, గంధసిరి అనిల్, కిన్నెర కృష్ణమూర్తి, చిలువేరు రవీందర్, వైనాల సాంబయ్య, మునీష్, భాషబోయిన రమేష్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాదీ హామీ పథకాన్నే కొనసాగించాలి



**ప్రజాపక్షం/కమలాపూర్:** విబిజిరాంజీ బిల్లును రద్దు చేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, లక్ష్మీ పురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధీ హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు పనైనా చూపండి, తిండి అయినా పెట్టండి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించిన ఫలితంగా 2005 యూపిఏ ప్రభుత్వంలో ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, బడ్జెట్ లో కోతలు విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. కూలీలందరికి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, 200 రోజుల పనిదినాలను పెంచాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. లేని పక్షంలో పెద్దమెత్తంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోరే రంజిత్, డిబిఎఫ్ జిల్లా నాయకుడు మోరె ఐలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు బాలరాజు, ఉపాధీ హామీ కూలీలు గొర్రె మహేందర్ రెడ్డి, దూలం లింగమూర్తి, మార్క సమ్మక్క, పల్లపు కోమల, చెరిపెల్లి సౌందర్య, గడ్డం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసిని బలోపేతం చేస్తున్న మహాలక్ష్మి పథకం

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆర్టీసీని బలోపేతం చేస్తునే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సోలెమాన్, ఆర్ఎం ఎస్.భవాని ప్రసాద్ లు అన్నారు. శుక్రవారం తొర్రూరు ఆర్టీసీ డిపోను ఈడీ సోలెమాన్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఆర్టీసీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల అంకితభావంతో ప్రజా రవాణా వ్యవస్థగా ఎదిగిందన్నారు. మహాలక్ష్మి పథకం అమలు తరువాత ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా ప్రభుత్వం నుండి ప్రతీ నెల సుమారు రూ.300కోట్ల ఆదాయం సంస్థకు అందడంతో రోజువారి ఆర్థిక సమస్యలు ఎలాంటివి లేకుండా సంస్థ సాఫీగా కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు 3038 ఉద్యోగ నియామకాలతో పాటు కొత్తగా 1500కండక్టర్ నియామకాల కోసం ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందన్నారు. త్వరలోనే ఈ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. వరంగల్ నూతన ఆర్ఎం ఎస్.భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆర్ఎం భవాని ప్రసాద్‌తో డిపో ఆవరణలో మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజితరెడ్డి, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, ఏడీసీలు, డ్రైవర్లు, మెకానిక్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు ఉద్యమ కార్యాచరణకు దిగుతాం

**ప్రజాపక్షం/హనుమకొండ :** పెండింగ్ సమస్యల పరిష్కారానికై పోరు బాటలో భాగంగా హనుమకొండ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. విధులకు కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నేతలు సమస్యల పరిష్కారానికై ఉద్యమ కార్యాచరణకు వెళ్లాల్సి దిగా పిలుపునిచ్చారు. జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగస్తులు కీలకంగా పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి దాదాపు 30 నెలలు పూర్తయిందని కమిటీ గడువు పొడిగించకుండా వెంటనే రిపోర్ట్ తెప్పించుకొని ఉద్యోగులకు 51% ఫిట్మెంట్ తో జూన్ 2 లోపు పిఆర్సీ ప్రకటన చేయాలని, పెండింగ్ డి ఎ లను, ఉద్యోగస్తుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అకవరపు శ్రీనివాస కుమార్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి,టియస్ యూ టీ ఎఫ్ ప్రధాన కార్యదర్శి పెండెం రాజు,పెన్షనర్ల సంఘం బాధ్యులు సర్వర్ హుస్సేన్, గోపాల్ రెడ్డి ,సీతారాంలు,డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, రాజమౌళి,పృథ్వి, సుధాకర్, తిరుపతి,పావని, సునీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు పెంచాలి

**ప్రజాపక్షం /జనగామ :** కుల గణన నివేధిక ఆదారంగా మాదిగల రిజర్వేషన్లు 10 నుండి 11 శాతం పెంచాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామలో జరిగిన సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ తొమ్మిది శాతం రిజర్వేషన్లు స్వాగతించడం జాతికి ద్రోహం చేయడమేనని ఇప్పుడు అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో 11 శాతం వాటా మాదిగలకు ఇవ్వాలన్నారు. తెలంగాణలో అత్యధిక జనాబా కలిగిన ఉన్న ఏకైక కులం మాదిగలని, మాదిగల జనాబా ప్రకారం 10 నుండి 11 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. కుల గణనలో నివేదికలో మాదిగల జనాబా 10.3గా తేలిందన్నారు. 11 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. జనాభాలు మాదిగలు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగానే దినసరి కూలీ పని చేసే వారిలో, భూమి లేని వారిలో అత్యధికంగా మాదిగలే ఉన్నారన్నారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటుతో పాటు తెలంగాణ రాజకీయ వెనకబాటులో కూడా మాదిగలే అత్యధికంగ‌ఉన్నారన్నారు. శాసన మండలి, లోక్‌సభ,న రాజ్యసభ, నామినేటెట్ పోస్టులలో కూడా మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు. మందకృష్ణ మాదిగ 11 శాతం రిజర్వేషన్ల కోసం పట్టుబడుతుంటే కొంత మంది జాతి ద్రోహులు 9 శాతం రిజర్వేషన్లు స్వాగతించి ద్రోహం చేశారన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధ సందెన రవీందర్, జేరిపోతుల సుధాకర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పైసా రాజశేఖర్, గువ్వల రవ, గద్దం సోమరాజు, బొట్ల మహేష్, గుర్రం శ్యాంసన్, బక్క మారయ్య, కంత రాములు, జేరిపోతుల రఘు పాల్గొన్నారు.

## మనోహర్‌రెడ్డి మృతి బిఆర్ఎస్‌కి తీరనిలోటు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడుదుల మనోహర్ రెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీ తీరనిలోటని టీఎస్ జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్ అన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రామవరం గ్రామ బీఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి అంతిమ యాత్ర స్వగ్రామంలో శుక్రవారం జరుగగా బీఆర్ఎస్ నాయకులు హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సింధె రామోజీ, మండల రైతు మాజీ కో ఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వర రావు, ఎస్ఎఫ్‌సీఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ సోమరాములు, గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, రాజిరెడ్డి, శోభన్, రణదీర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని టీజీ ఈ జాక్ తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల , ఉపాధ్యాయుల, కార్మిక పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 16.26 లక్షల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్‌మెంట్‌తో తెలంగాణలో 2వ పీఆర్‌సీని అమలుచేయాలని, పీఆర్‌సీ కాలాన్ని ఎట్టి పరిస్థితులలో పొడిగించవద్దని పీఆర్‌సీ నివేదికను వెంటనే తెప్పించి జూన్ లోపు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బాబయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, రమేష్, జిల్లా బాధ్యులు షరీఫ్, అశోక్, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువకుని క్రీడా ప్రతిభకు చేయూత

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న గుగులోత్ సాయి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. హనుమకొండలోని జె.ఎన్. స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో అతని ప్రతిభ గ్రామానికి గర్వకారణమైంది. ఈ సందర్భంగా ఆధ్వర్యంలో చేయూత సహాయనిధి ద్వారా రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ యువత సాయి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని గ్రామ పెద్దలు కోరారు.

## బిఎంఎస్ నాయకుడి ఇంటి ముందు భారీ ధర్నా

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కారల్ మార్క్స్ కాలనీలో గత 30 సంవత్సరాలుగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా పనులు చేపడుతున్న క్రమంలో అడ్డుపడుతున్న బిఎంఎస్ నాయకుడి ఇంటిముందు కారల్ మార్క్స్ కాలనీ మహిళలందరూ పెద్ద ఎత్తున పాల్గొని అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా కారల్మార్క్స్ కాలనీ యువకులు మాట్లాడుతూ కాలనీలో 30 సంవత్సరాలుగా ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్ నిర్మించాలని ఉద్దేశంతో పనులు చేపడుతున్న క్రమంలో బిఎంఎస్ నాయకులు అప్పాని శ్రీనివాస్ సింగరేణి స్థలంలో దేవాలయ నిర్మాణం చేపడుతున్నారని జిఎం దగ్గర దొంగ సంతకాలు చేయించి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారన్నారు. ఆయన ఆఫీసు నిర్మించుకోవడానికి అంబేద్కర్ బొమ్మ వద్ద సింగరేణి స్థలం కావాలి కానీ భక్తులు దేవాలయం నిర్మించుకుంటే వొచ్చే బాధ ఏంది అని అన్నారు.

**బీజేపీ, భజరంగ్దళ్, నాయకులు స్పందించాలి**

ఆలయం నిర్మించాలని గత వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో భూపాలపల్లి పట్టణంలో ఉన్న బిజెపి నాయకులు బజరంగ్దళ్ నాయకులు చూసి చూడనట్టుగా వివరిస్తున్నారని నిన్నటి రోజున ఒక సంఘటన జరిగితే అందరు పోయి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి బజరంగ్దళ్ విశ్వహిందూ నాయకులకు ఇక్కడ గుడి కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే వాళ్ళ కండ్లకు కనబడత లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోక్యాతరాజు సతీష్ అశోక్, రాకేష్, తూముల శ్రీనివాస్ అభిలాష్, బోద పద్మ శారద, రాజు, విజయ్, అనిల్, సోను, కిషోర్, ఓంకార్,సుమారు 200 మంది మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మైత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీపై శిక్షణ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మైత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సిబ్బందికి శుక్రవారం ఫైర్ సేఫ్టీపై ఫైర్ సిబ్బంది శిక్షణ ఇచ్చారు. ఆసుపత్రిలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై శిక్షణతో పాటు పలు సూచనలు ఇచ్చారు. పలు అగ్నిప్రమాద నివారణ సామాగ్రి, మంటలను ఆర్పే యంత్రాలు చూపిస్తూ ఫైర్ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఆసుపత్రి సిఇఓ మాజీ జెడ్పిటిసి సుచిత్ర, సిబ్బంది పాషా, భాస్కర్, మహబూబాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణన 2026 డ్యూటీల్లో అవకతవకలు..?

**ప్రజాపక్షం/గూడూరు:** మండలంలోని త్వరలో నిర్వహించనున్న జనగణన 2026 డ్యూటీల కేటాయింపులో అవకతవకలు చోటుచుసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి టీజీటిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంగోత్ ధర్మనాయక్ అన్నారు.మండలంలోని విద్యాశాఖ అధికారులు కొన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కలిసి తప్పుడు సీనియారిటి జాబితాలను రూపొందించి సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్ ఉపాధ్యాయులకు సూపర్వైజర్ ఎన్యూమరేటర్ బాధ్యతలు అప్పగించిట్లు సమాచారం జనగణన నిబంధనల ప్రకారం ఈ విధమైన బాధ్యతలను ప్రధానంగా సీనియర్ ఉపాధ్యాయులకు కేటాయించాల్సి ఉండగా ఉన్నతిధికారుల మార్గదర్శకాలను పట్టించుకోకుండా కొంతమంది సంఘాల ప్రతినిధులు సూచనలు మేరకు నిర్ణయాల తీసుకున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయని వారు తెలిపారు.

## రాత్రి వేల దొంగతనం చేస్తున్న దోపిడి దొంగల అరెస్ట్

**ప్రజాపక్షం/జనగామ:** రాత్రి వేల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దోపిడి దొంగలను అరెస్ట్ చేసినట్లు ఏసిపి పండరీ చేతన్ తెలిపారు. శుక్రవారం జనగామ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లోని ముషీరాబాద్కు రామ్నగర్కు చెందిన గరిపల్ల సత్యనారాయణ, గౌడుగు నాగరాజులను అరెస్ట్ చేసిన వారి వద్ద నుండి 28.565 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా కొండాపూర్ చెందిన గరిపల్లి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా రామంచ గ్రామానికి చెందిన గౌడుగు నాగరాజు తాగుడుకు బానిసై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలకు పాల్పడే వారన్నారు. జనగామలోని గుండ్లగడ్డకు చెందిన గాదె వెంకటసాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా గరిపల్లి సత్యానారాయణ, గౌడుగు నాగరాజు దొంగతనాలు బయటపడ్డాయన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు సిఐ సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ భరత్ శుక్రవారం ఉదయం తన సిబ్బందితో రైల్వే స్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా నిందితులు అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పట్టుకొని విచారించగా వారు చేసిన దొంగతనాలు తెలిపారు. నిందితులు హైదరాబాద్లో డెకరేషన్ పని చేసుకుంటూ జీవనం సాగించేవారన, గరిపల్లి సత్యనారాయణపై ముషీరాబాద్ ఏరియాలో ఎబెనగర్, మల్కాజిగిరి, సిద్దిపేట, జద్చర్ల పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయన్నారు. సత్యనారాయణ డెకరేషన్ పనులు చేసుకుంటుండగా పరిచయం అయిన నాగరాజుతో ఈ నెల 16న రాత్రి సికింద్రాబాద్ నుండి జనగామకు వచ్చి మరలా దొంగతనం చేసేందుకు రైల్వే స్టేషన్లో ప్లాన్ రచిస్తున్న క్రమంలో పోలీస్లు పట్టుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా ఇంటి నుండి ఊరికి వెళ్లేటప్పుడు ఎక్కువ బంగారం ఆబరణాలు ఇంట్లో పెట్టకూడదని, పోలీస్లకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీస్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిఐ సత్యానారాయణరెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుల్స్ బి కరుణాకర్, సాగర్, బి క్రిష్ణ, కె అనిల్, జి రమేష్ పాల్గొన్నారు.

## నాసిరకంగా నిర్మించిన సిసి రోడ్ల బిల్లులు నిలుపుదల చేయాలి



**ప్రజాపక్షం/వాజేడు:** నాణ్యత లేకుండా నిర్మించిన సిసి రోడ్ల బిల్లులు నిలుపుదల చేయాలని, కోరుతూ సిపిఎం పార్టీ గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ నాయుడు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కేటాయింపులో మండలంలో అర్హులైన పేదలకు ఇవ్వకుండా, అధికార పార్టీకి సంబంధించిన వారికి ఇచ్చి పేదలకు అన్యాయం చేశారని, రెండవ విడతలో అధికార పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలను అమలు చేయకుండా, గ్రామల్లో సర్వే ఆధారంగా గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు చేపట్టారని, అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేపట్టడం ద్వారా, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నాసిరకమైన మెటీరియల్ వాడారని,క్యూరింగ్ చేయలేదని, రోడ్డుకి ఇరువైపులా మొరం పోయకుండా కాంట్రాక్టర్లు భారీ అవకతవకలకు పాల్పడి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టారని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలపై జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టి బిల్లులు నిలుపుదల చేసి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కృష్ణ బాబు,జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు పట్టాలి ఇవ్వాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** హనుమకొండ మండల పరిధిలో పేదలు వేసుకున్న గుడిసెలకు తక్షణమే పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వోన హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలకు పైగా ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలివేల్పుల గ్రామ శివారులోని పెగడపల్లి రింగురోడ్ వద్ద ఉన్న గుడిసెలకు పట్టాలు రాకపోవడంతో కరెంటు మీటర్లు రోడ్లు డ్రైనేజీ మరుగుదొడ్లు వాటర్ సౌకర్యం లేక అనేక ఇబ్బందుల మధ్య వారు అక్కడే జీవనం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పేదలు వేసుకున్న గుడిసెలకు 58 జీవో ప్రకారంగా పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ కార్యదర్శి గాదె రమేష్, ఏరియా కమిటీ సభ్యులు పెండ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆ కులాల పేర్లు లేకపోవడం దారుణం



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూరు నాగారం మండల కేంద్రం లోని బెస్త (గంగపుత్ర) గూండ్ల కులాల పేర్లు బీసీ1 ఏ జాబితాలో అధి కారికంగా ఉన్నప్పటికీ ఇటీవల సామాజిక ఆర్థిక సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన జాబితాలో తమ కులాల పేర్లు పొందుపరచకపోవడం దారుణమని ఏటూరునాగారం బెస్త సంఘం నాయకులు బట్టు గోపి అన్నారు. బట్టు గోపి అధ్యక్షతన ఏటూరునగరం మండల కేంద్రంలోని శివాలయం దగ్గరలో బెస్త సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ గంగాపుత్ర ఏక సంఘంల నిర్మాణం అధ్యక్షులు వెంపటి సైదులు, ప్రధాన కార్యదర్శి గోధుమల సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులు కుదిరిపాక ఆనంద్ కుమార్, గోధుమల సోమన్న, ప్రచార కార్యదర్శి పూస.యాకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బెస్త (గంగాపుత్ర) ఏక సంఘాల నిర్మాణం అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ, జాబితాలో ఉప కులాల పేర్లను మాత్రమే పేర్కొని బెస్త (గంగాపుత్ర) గూండ్ల కులాలను విస్మరించారని ఆరోపించారు.దీనిపై అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై బీసీ కమిషన్ జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద బోయిన సర్వేష్, బట్టు కొమరయ్య, పెద్దబోయిన నర్సింగారావు,రెబ్బల సత్యం,పెద్ద బోయిన బాలకృష్ణ, రామకృష్ణ, పెద్ద బోయిన అర్జున్, తిరుపతి, బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేసిన అనంతరం తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు బాస్కరుని పృథ్వీరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రెండో పీఆర్సీ నివేదికను తెప్పించుకుని 51శాతం ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నవీన్, జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రుణాల దరఖాస్తు గడువు పెంపు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ద్వారా అమలవుతున్న ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 202526 కింద పశుపోషణ రంగానికి సంబంధించిన పాడి పశువుల యూనిట్ల సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువును ఈనెల 16 నుంచి 23 వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఎస్ మాధవి లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎండీ మోసిన్ ముస్తఫాకు వినతిపత్రం శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న రకరకాల సమస్యలను పరిష్కరించకుంటే అంచెలంచెలుగా పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ, టీపీటీఎఫ్, యూటీఎఫ్, డీటీఎఫ్ సంఘాల జిల్లా, మండల నాయకులు శ్రీరాములు, నరేందర్, శ్రీధర్రెడ్డి, సంతోష్కుమార్, నాగార్జునరెడ్డి, అమర్నాథ్, ప్రవీణ్, పెద్దన్న, నరహరి,యూసుఫ్ పాషా, ఖాదర్ పాషా, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటునాగారంలో 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ విజనింగ్ వర్క్షాప్ విజయవంతం

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఎన్జీఓ ఆధ్వర్యంలో, ఎల్ఈఎస్సీ కార్యక్రమం భాగంగా ములుగు జిల్లాలో ఈ రోజు కెరీర్ విజనింగ్ వర్క్షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 35 పాఠశాలల నుండి సుమారు 350 మంది 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వర్క్షాప్లో నిర్వహించిన సెషన్ల ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిగత బలాలు, ఆసక్తులు గుర్తించుకోవడంతో పాటు, 10వ తరగతి అనంతరం ఎంచుకోవాల్సిన సరైన వృత్తి మార్గాలపై స్పష్టమైన అవగాహన పొందారు. అదేవిధంగా, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర, వృత్తి మార్గదర్శకత్వం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమం ఏటూరునాగారం ప్రాంతాల్లో నిర్వహించబడగా, డిఈఓ, డిఎంఓ, ఏఎంఓ, సిఎంఓ, కౌన్సిలర్లు, ట్రైనర్లు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దారు. మొత్తంగా, ఈ కెరీర్ విజనింగ్ వర్క్షాప్ విద్యార్థుల్లో భవిష్యత్తుపై నమ్మకం పెంచి, సరైన దిశలో ముందుకు సాగేందుకు అవసరమైన స్పష్టతను కల్పించింది.

## పంచాయతీ సిబ్బందికి నిత్యావసరాల పంపిణీ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీల లక్ష్మణ్ బాబు శుక్రవారం రోజున పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మరియు సిబ్బందికి నూనె బాటిల్స్, సబ్బులను పంపిణీ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం కష్టపడుతున్న సిబ్బంది సంక్షేమం కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, గ్రామపంచాయతీ ఆఫీసర్ సుధాకర్ వావిలాల రాంబాబు,పంచాయతీ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాల పరిశీలన

ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని వరంగల్...ఖమ్మం జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల బృందం పోలీసులతో కలిసి పరిశీలించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సిఐ కొమ్మురి శ్రీనివాసరావు, ఎస్ఐ ముత్యం రాజేందర్‌లతో కూడిన బృందం ఎన్‌హెచ్ఏఐ అధికారులు పరిశీలించి ప్రమాదాల నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

## కాంగ్రెస్ నేతల ధ్వజం

### డిలిమిటేషన్, కులగణన, మహిళా రిజర్వేషన్లపై కీలక డిమాండ్లు

ప్రజాపక్షం/నెక్కొండ:కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డిలిమిటేషన్ ప్రక్రియలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించబోమని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. నెక్కొండ విశ్రాంతి భవనంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు కేంద్ర విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై అన్యాయం జరుగుతోందని, ముఖ్యంగా తెలంగాణకు నష్టం కలిగించే ప్రయత్నాలు ఆపాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన రాష్ట్రానికి తగిన సీట్లు కేటాయించాలని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ 2027లో చేపట్టనున్న జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోవాలని అన్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మాట్లాడుతూ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును స్వాగతిస్తున్నామని, అయితే ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఉపకోటాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో గణనీయ శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కమలానంద భారతి స్వామిజీకి ఘన స్వాగతం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామిజికి వరంగల్ నగరంలోకి రాంకీ ఎన్‌క్లేవ్ వద్ద గల హన్స కాకతీయ అపార్ట్‌మెంట్ వద్ద వేద బ్రహ్మణులచే పూర్ణ కుంభంతో ఘన స్వాగతం చేశారు. శ్రీ భద్రకాళి శేష శర్మ అయ్య, పోలా పశుపతి నాథ్, కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోలా నటరాజ్, శార్వాణి, పోలా గణేష్, రమా, కుక్కడపు శ్రీనాథ్, అల్లోజు వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ సంజీవ్, పడిశాల ఓం ప్రకాష్, సుజాత, రామ శ్రీనివాస్, కవిత, ఎర్రం శ్రీనివాసులు, పెద్దయెత్తున పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/ నర్సంపేట : మోదీ హటావో... కిసానో కు బచావో అని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ పటేల్ హాజరై ప్రసంగించారు. ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా 10 రోజుల కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్షలను విజయవంతంగా చేపట్టడం జరిగిందని, దీక్షకు సంపూర్ణంగా మద్దతు తెలిపిన ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్ కుమార్, లక్కు విజేందర్, తడుగుల ప్రవీణ్, కొత్తగట్టు ప్రశాంత్, ఈశ్వర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు..

## మహిళా సాధికారత చారిత్రాత్మక అడుగు

ప్రజాపక్షం/నెక్కొండ:దేశ రాజకీయాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీ శక్తి వందన్ అధినియమ్ అధికారికంగా అమలులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా మహిళా సాధికారతకు మరో మైలురాయిని నెలకొల్పింది. ఈ చట్టం అమలుతో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. ఇప్పటి వరకు పరిమిత స్థాయిలో ఉన్న మహిళా ప్రతినిత్యం, ఇకపై వ్యవస్థీకృతంగా పెరగడం ద్వారా విధాన నిర్ణయాల్లో మహిళల పాత్ర బలపడనుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళల శక్తిని వినియోగించుకునే దిశగా ఇది చారిత్రాత్మక అడుగుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆనాడు ఎన్‌టిఆర్ దూరదృష్టికి మరోసారి గుర్తింపు మహిళా రిజర్వేషన్ల విషయంలో తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక చరిత్ర ఉంది. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల కిందటే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారు. నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ, అప్పుడు ప్రారంభమైన ఆ దిశలో అడుగులు, నేడు దేశవ్యాప్తంగా అమలవుతున్న నారీ శక్తి వందన్ అధినియమ్ రూపంలో మరింత విస్తరించాయి. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ చూపిన దూరదృష్టి, మహిళల పట్ల ఆయనకు ఉన్న కట్టుబాటు మరోసారి గుర్తుకు వస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్త చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మహిళలు పెద్ద యెత్తున ర్యాలీ తీస్తూ ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నారు.

## మీడియా అక్రిడేషన్ కమిటీ నియామకం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీని 10 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్మన్‌గా ఉంటారు. సభ్యులుగా శ్రీరామ్ రామచందర్, మెందు రవీందర్, దొంతు నవీన్, ఎండి హుస్సేన్ పాషా, మట్టా దుర్గా ప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వరరావు, పెద్దపల్లి వరప్రసాద్, బొడిగ శ్రీనివాస్, బొల్లెపల్లి రాజు సభ్యులుగా నియమిస్తూ కమిషనర్ ఆదేశాల జారీ చేశారు. ఈ కమిటీకి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆయుబ్ అలీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీలో దక్షిణ మధ్య రైల్వే, టిజిఎస్ఆర్‌టిసి ప్రతినిధులు, సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కొత్తగా ఏర్పడిన నూతన కమిటీ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/రాయపర్తి:మక్కల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జాంబవ రైతు ఉత్పత్తిదారుల సేవా సంఘం నిర్వహణలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మక్కలను విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర 2400 రూపాయలను పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులకు అన్ని విధాల అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి దామోదర్, ముద్రబోయిన వెంకన్న, ఎండి నయిమ్, మల్యాల నర్సింహా మూర్తి, ఎస్‌కె రఫీక్, సర్పంచ్‌లు గారె సహేంద్ర బిక్షపతి, పెండ్లి మహేందర్ రెడ్డి, తీగల సాయిలు, మచ్చ రమేష్, భూక్య పరమేష్, పిరని ప్రవీణ్, జాంబబ ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు ఐత బ్రహ్మం, వశపాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని శివరామపురం గ్రామ పరిధిలోని సుభాష్ తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ బాలు తల్లి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అనారోగ్యంతో ఇటీవల చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధవత్ బక్కులు, బాధవత్ లచ్చులను శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యానియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఐత రామ్‌చందర్, నాగపురి సోమన్న, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, మేకల మహేష్, ప్రవీణ్, సర్వన్, సుమన్, శ్రీనివాస్, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా గోపాలకృష్ణ

ప్రజాపక్షం/ వరంగల్ : ప్రజాపక్షం నపత్రిక వరంగల్ జిల్లా స్టాఫర్, నర్సంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు కోదాటి గోపాలకృష్ణ వరంగల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా డిపిఆర్‌ఓ మహబూబ్ అలీ, అడిషనల్ డిపిఆర్‌ఓ ప్రేమలత చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, టీయుడబ్ల్యుజే (ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, మెందు రవీందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా నియమితులైన గోపాలకృష్ణకు పలువురు జర్నలిస్టులు, వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, సిపిఐ, ఏఐటియూసి, భారతీయ జనతా పార్టీ నాయకులు, యువత కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్తగా, విద్యావేత్తగా దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. విద్యారంగంలో ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. దేశ నిర్మాణంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను ఆయన జీవితాంతం ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

## అంబేద్కర్, పూలేలు సమాజం మార్పుకు చైతన్య కిరణాలు

ప్రజాపక్షం/నర్సంపేట :అంబేద్కర్, పూలేలు సమాజం మార్పుకు చైతన్య కిరణాలని డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. అంబేద్కర్‌పూలే జయంతిని పురస్కరించుకొని సోషల్ థింకర్స్ ఆధ్వర్యంలో సామాజిక సమాలోచన సమావేశం నర్సంపేట పట్టణంలో శుక్రవారం లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభంలో అంబేద్కర్, పూలే చిత్రాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, పూలే చూపించిన సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం వంటి విలువలు నేటి సమాజ నిర్మాణానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. అంబేద్కర్ పూలేల ఆశయాలు ప్రతి ఇంటికీ చేరేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్య, స్వాభిమాన చైతన్యం, సామాజిక బాధ్యతలపై యువత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ థింకర్స్ బాధ్యులు పెండెం భాస్కర్, రఘుపతి, రమేష్, యాదగిరి స్వామి, శివ, ఇషాక్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును శుక్రవారం కాంగ్రెస్ నేతలు శామీర్ పేట వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి తదితరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిజిఈ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట్ తహశీల్దార్ శ్రీనివాస్ కు టిజిఈజేఏసీ సంఘాల నాయకులు రాజశేఖర్, నరేష్, పరిశురాంలు, దశరథ్, ఇతర ఉపాధ్యయులందరూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా టిజిఈజేఏసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జూన్ 2లోపు పీఆర్సీ అమలు, రిటైర్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, హెల్త్ స్కీమ్ అమలు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ వంటి ప్రధాన డిమాండ్లు ఉంచారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ఇవ్వాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఉద్యోగ ఉపాధ్యాయులకువెంటనే పిఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నరసింహులు, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాపన్నపేట తహిసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి తో పాటు పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను, హెల్త్ కార్డులను ఇవ్వాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసిరామ్, రమేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో డీసీసీబి ఉద్యోగుల నిరసన

**ప్రజాపక్షం/రామాయంపేట:** తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటివ్, ఎక్స్‌గ్రేషియాలను తిరిగి రికవరీ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు అందోనళకు దిగారు. రాష్ట్ర వ్యాప్త నిరసన పిలుపులో బాగంగా శుక్రవారం రామాయంపేట కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు విదులు నిర్వహిస్తూనే బోజన విరామ సమయంలో కార్యాలయాల వద్ద నినాదాలు చేస్తూ యాజమాన్య తీరును ఖండించారు. 23, 24వ తేదిల్లో ఉన్నతాదికారులను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తామని, తమ డిమాండ్ల సాదనకు ఈనెల 27న అన్ని జిల్లా కేంద్రాల్లోని డీసీసీబీ కార్యాలయాల వద్ద దర్నా నిర్వహించాలని అసోసియెషన్ ప్రకటించింది. ప్రభుత్వం దిగిరాకపోతే మే 2వ తేదిన సంపూర్ణ సమ్మె నిర్వహించి ఆందోళనలు కొనసాగిస్తామని, అయినప్పటికి స్పందిచకుంటే విదులను బహిష్కరించి పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఉద్యోగ సంఘం నేతలు ప్రకటించారు.

## ఆర్టీసిని కనుమరుగు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్



**ప్రజాపక్షం/గజ్వేల్:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫస్టోలో ఆర్టీసీని విస్తరిస్తామని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి సంస్థను బలోపేతం చేస్తామని చెప్పగా, అందుకు భిన్నంగా ప్రైవేట్ కార్పొరేషన్ సంస్థలు జిబిఎం, ఎలక్ట్రిక్ యాజమాన్యానికి ఆర్టీసీని ధారా దత్తం చేస్తూ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి ప్రైవేటీకరణ దిశగా ముందుకెళుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర జెఎస్ చైర్మన్ ఈదురు వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఇబ్బందులు ఎదురైనా అమలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నట్లు స్పష్టం చేశారు. గత 12 ఏళ్లుగా ఆర్టిసిలో వందలాదిమంది కార్మికులు పదవి విరమణ పొందినప్పటికీ నేటి వరకు వారి స్థానంలో నియామకం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్మెంట్ డేట్ ప్రకటించమని కోరుతున్నప్పటికీ స్పందన లేదని అన్నారు. ఆర్టీసీ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 22 న ఆర్టీసీ ఉద్యోగులంతా జెఏసీ గా ఏర్పడి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మౌలానా, స్టేట్ కమిటీ కోశాధికారి యాదన్న, బీసీ రాష్ట్ర నాయకుడు రవీందర్ గౌడ్, ఆర్టీసీ జేఏసీ డిపో చైర్మన్ జక్కుల నర్సింలు, వైస్ ఛైర్మన్ శంకర్, గఫూర్, జెఏసి కన్వీనర్ రాజయ్య, కో కన్వీనర్ పద్మ అంబదాస్, వీఎస్ రెడ్డి, నర్సింలు, కరీముద్దీన్, సిద్ధ రాములు, మహేష్, కృష్ణ, పాల్గొన్నారు.

## తెలుగు కళాకరులకు సన్మానం




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి రిహార్సల్‌గా నిర్వహించినటువంటి వివాహ బంధం నాటకాన్ని యావత్తు ట్రస్టు సభ్యులు మొదటి నుండి చివరి వరకు వీక్షించి ట్రస్టు చే నాటకంలో నటించిన కళాకారులకు ట్రస్టుచే శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుఘంలో కూడా ఇంకా నాటకాలు ప్రదర్శించడం అనేది చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఖాజీపేట తిరుమలయ్య, వేముల ప్రభాకర్, సాదుల సురేష్, ఆకుటోత లక్ష్మణ్, కౌటిల్య సురేందర్, కుసుమ సుధాకర్‌లను ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరికి గుర్తించి సన్మానం చేయడం ట్రస్టు సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ శ్రవణ్, ట్రస్టు సభ్యులు రామ శ్రీనివాస్, నల్ల సత్యనారాయణ, శైలజ, ప్రకాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలలో చలివేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి, పత్తిపాక గ్రామాలలో వేసవి వేడిమిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాలను గ్రామ సర్పంచ్‌లు బండారుపల్లి వినయ్‌కుమార్ శ్రీనివాసరావు, సౌమ్య నాయక్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినయ్‌కుమార్, సౌమ్య నాయక్‌లు మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ద్వారా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ఉప సర్పంచ్ పెండ్లి రవి, వార్డు సభ్యులు బానోత్ దన్సింగ్, పెండ్లి మహేందర్, మేడిద శ్రావణ్, బానోత్ రవికుమార్, ఉష, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో బిజెపి ఎంపి తేజస్వి సూర్య ప్రసంగిస్తూ తెలుగు రాష్ట్రాల విభజనను బ్రిటిష్ వారు ఇండియా పాకిస్తాన్ లాగ విభజించిన విధంగా చేసినారని చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ వేదికగా ఉపసంహరించుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలతో అమరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇండియా పాకిస్తాన్ విభజన లాగా పోల్చడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల పోరాటాలను ,యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని అవమానపరిచే వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా నిరసిస్తున్నదన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల పై జరుగుతున్న చర్చల సందర్భంగా రాష్ట్ర విభజన ప్రస్తావని తీసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై తనకున్న అక్కసును వెళ్లగక్కాడన్నారు. గతంలో ప్రధానమంత్రి మోదీ పార్లమెంట్‌లో ప్రసంగించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును తల్లిని చంపి బిడ్డను బతికించారని చేసిన వ్యాఖ్యలు ఎవరు మర్చిపోలేదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సోదర భావంతో కలిసి ప్రశాంతంగా జీవిస్తున్న కాలంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మధ్య భేదాభిప్రాయాలు సృష్టిస్తారా అని ప్రశ్నించారు. అధికార అహంకారంతో తెలంగాణ ప్రజలను అవమానించే పద్ధతిలో ఎవరు మాట్లాడిన ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో బిజెపి ఎంపీలుగా మంత్రులుగా ఉన్నవారు తెలంగాణ రాష్ట్ర సాధన పై బిజెపి ఎంపి అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఖండించకపోవడం లోని ఆంతర్యం ఏమిటన్నారు. ఇప్పటికైనా ప్రజల ఆగ్రహాన్ని చవి చూడక ముందే తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని,తెలంగాణ బిజెపి ఎంపీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తమ వైఖరి స్పష్టంగా చెప్పాలన్నారు. లేనిచో తెలంగాణ ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్:**ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం వర్గల్ మండల తహశీల్దార్ రఘువీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని జూన్ 2 వ తేదీ లోపు అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఉద్యోగులు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరి చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు.

### మనోహరాబాద్‌లో

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**పిఆర్సి అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కాలయాపనకూ నిరసిస్తూ శుక్రవారం మనోహరాబాద్ తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో కృష్ణమూర్తి లకు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పిఆర్సిని 51 శాతం ఫిట్మెంట్ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసోసియేషన్ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు టి.రూప గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని పక్షాన నిరసన కార్యక్రమాల తీవ్రత మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టె జీవన ఎరువులతో అధిక దిగుబడి

**ప్రజాపక్షం/కొల్చారం :** పంట పొలాలకు పచ్చి రొట్టె జీవన ఎరువుల వాడకం వలన అధిక దిగుబడి రావడంతో పాటు రైతులకు మంచి లాభం చేకూరుతుందని కెవికె శాస్త్రవేత్త రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల వినియోగం పై అవగాహనా సదస్సు ద్వారా రైతులకు అధిక మోతాదులో యూరియా, డి ఎ పి వాడకం వలన భూమి సారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది అన్నారు. అందువలన రైతులు పచ్చిరొట్టె ఎరువులు, జీవన ఎరువులు వాడకం వాటి పానీతిరును క్లుప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్, ఏఓ శ్వేత, ఏ ఈ ఓ స్రవంతి, వార్డు సభ్యులు ఎర్రోళ్ల సంపూర్ణ శ్రీనివాస్, చింతల బాలమ్మ, కొత్త యాదగిరి, బేగరి ప్రవీణ్, రైతులు శ్రీశైలం, బాలరాజ్, లక్ష్మినారాయణ, దుర్గయ్య, పల్లె నరేష్, దోమకొండ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండలం లోని ధర్మసాగర్ గ్రామంలో శుక్రవారం రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం, భూపోషణ మరియు నేల సార పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీకే శాస్త్రవేత్త డా।। రవి కుమార్ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు అధిక మొత్తంలో యూరియా, డీఏపీ ఎరువులను వినియోగించడం వల్ల భూమి సారం తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడులు కూడా తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు పచ్చిరొట్టె ఎరువులు, జీవ ఎరువులు వాడాలని సూచించారు. వాటి ప్రయోజనాలు, వినియోగ విధానాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివానందరెడ్డి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంఏఓ, ఏఈఓ స్వప్న, రైతులు సత్యనారాయణ రెడ్డి సంతోష్ గౌడ్ మర్రి శీను రాజా గౌడ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం స్థానిక ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో అరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్ లకు, 108 సిబ్బందికి రోడ్డు భద్రత నియమాలపై సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వ్యక్తులను ఆసుపత్రికి తరలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, కానిస్టేబుల్ విజయ్, నవీన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులు తహశీల్దార్ రజనికుమారికి వినతిపత్రం అందజేశారు. టిజిఈజేఏసి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యోగ సంఘాల నాయకులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని సమస్యలను పరిష్కంచాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సిని తక్షణమే ప్రకటించి జూన్ 2వ తేది వరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఉమా మహేశ్వర్, బాజ సిద్దరాములు, మన్నె వెంకటస్వామి, మన్నె గోపాల్, మనేటి సంతోష్, మానేటి సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్, సాయి చందర్, రేణుక, అపర్ణతో డిప్యూటి తహశీల్దార్ నవీన్, ఆర్ఐ గౌస్‌తో పాటు జిపివోలు పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో మాజీ డీజీపీ జితేంద్ర పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో శుక్రవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో విశిష్ట పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మాజీ డీజీపీ జితేంద్ర తన కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనానికి రాగా ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగలాముఖి శక్తిపీఠం ట్రస్టు సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా డీజీపీకి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా మాజీ డీజీపీకి తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐ రంగకృష్ణ, ఎస్ఐ మధుకర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి గౌరవ వందనం చేశారు. మాజీ డీజీపీ మాట్లాడుతూ శివ్వంపేటలో బగలాముఖి శక్తిపీఠం ఎంతో బాగుందని, త్వరలో మరోసారి అమ్మవారిని దర్శించుకుంటామని తెలిపారు. భక్తులకు శక్తిపీఠం స్థలదాత పబ్బరమేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీపితో భవిష్యత్తులో ఇబ్బందులు



**ప్రజాపక్షం/రాంచంద్రాపురం:** అమీన్పూర్ హెచ్ఎంసి పరిధిలోని సర్వేనెంబర్ 993 లో ఏర్పాటు చేస్తున్న ఎస్టిపి వలన భవిష్యతులో ఈ ప్రాంత ప్రజలు నివసించే పరిస్థితి ఉండదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆలోచించి ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్పూర్ డివిజన్ బీరం గూడ డివిజన్లలో నివసించే ప్రజలకు ఇబ్బంది కలిగేలా తీసుకున్న ఎస్టీపి ప్లాంట్ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ కాలనీ వాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇసుక బాయి వాగు నుండి సుమారు 6070 మీటర్ల ఎత్తులో ఉన్నటువంటి గుట్టల ప్రాంతాంలో ఈ యొక్క ఎస్టీపిని ఏర్పాటు చేసి మురుగు నీటిని శుద్ధి చేసి మళ్లీ తరలించడం ప్రక్రియను వెంటనే ఆపాలని దీనివలన ఈ యొక్క ప్రాంతంలో నివసించే ప్రజలకు భవిష్యత్తులో అనారోగ్యానికి గుర్రై పరిస్థితి వస్తుందని , ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని పనులను ఆపివేయాలని ఆయన కోరారు. డబల్ బెడ్ రూమ్‌లు కట్టాలంటే అమీన్పూర్ కావాలి , డంప్ యార్డు కావాలంటే అమీన్పూర్ కావాలి ,ఎస్టీపి కావాలంటే అమీన్పూర్ కావాలి, ఇలా ఉన్న ప్రభుత్వ భూమిని మొత్తం మీరు ఉపయోగించుకుంటే భవిష్యత్తులోమా యొక్క అమీన్పూర్ ప్రజల పరిస్థితి ఏంటి అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్టీపి నిర్మాణం చేయాలనుకుంటే అమీన్పూర్ బయో డైవర్సిటీగా పేరు అందిన పెద్ద చెరువు పూర్తి మురికి కూపంగా మారిందని కావాలంటే ఆ చెరువును కాపాడాలని కోరారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ఆలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. లేదంటే అమీన్పూర్ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# అసత్యపు ఆరోపణలు మానుకోండి



**ప్రజాపక్షం/ కొండాపూర్:** మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీ నిధులను తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకోలేదని మునిదేవుని పల్లి గ్రామ సర్పంచ్ కష్ణ ,ఉపసర్పంచ్ వరలక్ష్మి స్పష్టం చేశారు. పంచాయతీ పాలకవర్గంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కొందరు అనవసరంగా అధికారులకు పిర్యాదులు చేస్తున్నారని వారు ఆవేధం వ్యక్తం చేశారు. చాలా కాలంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నందున కొందరు వ్యక్తులు రాజకీయ ద్వేషంతో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు అందుబాటులో ఉన్న వాటితోనే సమర్థంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఇప్పటి వరకు పంచాయతీ నుంచి ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని వారు స్పష్టం చేశారు. ఈ అంశంపై గ్రామస్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి జరిగిన విషయాలను చర్చించి ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు. గ్రామంలోని పీర్ల భావిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధి కోసమే పాలక వర్గం పనిచేస్తోందని అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని సర్పంచ్ ,ఉప సర్పంచ్ అన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోని దుర్గారెడ్డి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సాక్షిగా రాదంతం చేసింది బిఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి అని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజు కౌడిపల్లి సర్పంచ్ల ఫోరం ప్రెసిడెంట్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, సమావేశంలో సర్పంచులకు కుర్చీలు వేయకుంటే అధికారులకు సమాచారం అందిస్తే సరిపోతుందని కానీ సమావేశమే ఆపాలని రాద్ధాంతాన్ని మొదలు పెట్టింది ఎవరని ఎమ్మెల్యే సునీత రెడ్డి వాదిస్తున్న వినకుండా సమావేశాన్ని ఆపి రాద్ధాంతం చేసింది. గాక అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే సునీత రెడ్డి అంటే ఇతర రాజకీయ పార్టీ నాయకులకు గౌరవమేనని ఉద్దేశ పూర్వకంగా రాద్ధాంతం చేస్తే అది వేరేలా ఉంటుందని ఆయన మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల సమావేశంలో కుర్చీల వ్యవహారం వివాదానికి దారి తీసిన ఘటనపై . బీఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి కౌడిపల్లి స్థానిక సర్పంచ్ ప్రోటోకాల్ ప్రకారం సభాస్థలిపై కూర్చోవడం జీర్ణించుకోలేక సమావేశం ఆపి రాద్ధాంతం చేసి ఇప్పుడు అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. సమావేశంలో జరిగిన ఉద్రిక్త పరిస్థితులను పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, అసలు గొడవకు కారణం ఎవరు అన్నది అక్కడున్నవారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలవదా దుర్గారెడ్డి కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సమావేశంలో జరిగిన వాస్తవాలు అందరికీ తెలుసని పలువురు.సభా సమావేశాలలో పెద్ద మనుషులు పెద్దరికంగా వ్యవహరించాలని సూచించారు. అసత్య ప్రచారాలు మాని ఎవరి పని వాళ్లు చూసుకుంటే బాగుంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనలో సొంత పార్టీ నాయకులే దుర్గారెడ్డిని చీదరించుకుంటున్నారని ఆయన తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత

### అనంత్ రెడ్డికి గ్రామస్థుల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ కొండాపూర్:** మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామానికి చెందిన పెద్దాపురం దేవయ్య ,స్వరూపల కుమార్తె బ్లేస్సీ వివాహానికి గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదింటి ఆడబిడ్డ వివాహనికి పెద్దన్నగా నిలిచిన అనంత్‌రెడ్డికి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పేదల సంక్షేమానికి ఎప్పుడూ ముందుంటూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు అందిచడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెర్ల గోపులారం గ్రామ పెద్దలు,యువకులు అనంత్‌రెడ్డి అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కొల్చారం :** మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్దు, కొల్చారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, తపస్ నాయకులు కొల్చారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, ఇంకా అనేక డిమాండ్లు పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీజీఈజేఏసీ ప్రధాన డిమాండ్లలో జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, హెల్త్ కార్డుల అమలు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ, పెండింగ్ డీఏల విడుదల, వీఆర్ఏల సమస్యల పరిష్కారం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పన, సాధారణ బదిలీలు చేపట్టడం వంటి అంశాలు ఉన్నాయి. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని జేఏసీ నాయకులు కోరారు.

## జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం

**ప్రజాపక్షం/పెద్దశంకరంపేట :** తెలంగాణ టీజీఈజేఏసీ పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల, గజిటెడ్ అధికారుల, కార్మకుల పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద శంకరంపేట మండల తహశీల్దార్ ప్రభుదాస్ కు జేఏసీ పక్షాన శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. జేఏసీ సంఘ బాధ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా పి ఆర్ సి అమలు చేయాలని తెలిపారు. చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న బకాయిలన్నింటిని చెల్లించాలన్నారు. మే ఒకటి నుండి హెల్త్ కార్డ్స్ అమలు చేయడం, సీపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాఆధికారి, పెద్ద శంకరంపేట మండల వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సంఘాల బాధ్యులు, మండల రెవెన్యూ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, మండల పిహెచ్‌సి ఉద్యోగులు, కార్మికులు పెన్షనర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మున్సిపల్ చైర్మెన్

ప్రజాపక్షం/రామాయంపేట, బాధిత కుటుంబానికి రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. పట్టణంలోని 1వ వార్డుకు చెందిన కుందెన మహేష్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు 10వేల రూపాయలు నగదు, 50 కిలోల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం

## బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం బిక్యతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యర్త సబావత్ సర్దార్ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తనవంతుగా సహాయపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌నాయక్, ఉపసర్పంచ్ సుమన్‌నాయ్, గ్రామకమిటి అద్యక్షులు మోహన్‌నాయక్, సురేష్‌నాయక్, లలునాయక్, రాజేందర్‌నాయక్, తండావాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో వార్సికోత్సవం

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఈ రోజు ( శనివారం) వార్షికోత్సవ కార్యక్రమం ఉంటుందని గొల్లపల్లి అంగన్వాడి టీచర్ అరుణ తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు ,గ్రామ పెద్దలు , యువకులు, అందరూ పాల్గొనాలని ఈ యొక్క వార్షికోత్సవ వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## ఉద్యమకారులకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ ఉద్యమకారులకు ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూనె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ 2001 నుండి 12 సంవత్సరాలు అలుపెరగని పోరాటాలు చేసి తెలంగాణ ఏర్పాడ్డాక ఉద్యకారులు సంతోషపడి, మాకు న్యాయం జరుగుతుందని కెసిఆర్ మమ్మల్ని అదుకుంటారని ఎన్నో ఆశలతో ఎదురు చూసారని, కానీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమకారుల గురించి ఒక్క రోజైన ఆలోచించలేదన్నారు. ఈ కార్యక్రమంలో గట్ల రాజన్న, మేకల కుమార్, పురంశెట్టి సంజీవ, రమేష్, కిరణ్, భాస్కర్, సాంబయ్య, పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కొరకు ఉద్యోగులు-పెన్షనర్ల రాష్ట్ర వ్యాప్త నిరసనలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇజెఏసి) కార్యాచరణను పూరించింది. జిల్లా లోని అన్ని మండల, డివిజన్, జిల్లాలోని ఐ డి ఓ సి లో శుక్రవారంనాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.2వ పి.ఆర్.సి (పిఆర్సి) కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్మెంట్తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. నెలవారీ ఇచ్చే అరకొర నిధులు ఉద్యోగుల / పెన్షనర్ల అవసరాలకు సరిపోవడం లేదని టిజిఇజెఏసి పేర్కొంది.కొత్త ఇహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి.ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలి. ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి. టిజిఇజెఏసి జిల్లా కార్యవర్గం ఐ డి ఓ సి లోనీ అన్ని కార్యాలయాల ఉద్యోగులు మద్యాహన్న భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారితో పెద్దఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ డిమాండ్ల సాధనకై నిరసన తెలియచేసారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 డిమాండ్లలో పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిజిఇజెఏసి విజ్ఞప్తి చేస్తోంది. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ కొనసాగుతుందని ఒక ప్రకటనలో ఛైర్మన్: వడ్డెబోయిన శ్రీనివాస్ సెక్రెటరీ జనరల్: మహమ్మద్ రఫీ తెలియజేసినారు . మైస నాగయ్య టిఆర్టిఎఫ్ నుండి రవి బిసి టీచర్స్ నుండి శ్రీనివాస్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కోశాధికారి రాజశేఖర్, సుమలత టి యన్ జి ఓ కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగ బ్రహ్మచారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** పీఆర్సీ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావల్సిన పీఆర్సీ, పెండింగ్ డీఏలు మరియు బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలంటూ ఉద్యోగ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆయా మండల తహశీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారులకు శుక్రవారం భోజనవిరామ సమయంలో వినతిపత్రాలను వేరువేరుగా అందించారు. ఈ సందర్భంగా ధూల్మిట్ట, మద్దూరు మండలాల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని పక్ష్యంలో రాష్ట్రవ్యాప్తా ఆందోళనలకు సిద్ధమవుతామని జెఏసి సంఘాల ఉపాధ్యాయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట, మద్దూరు మండలాల ఉద్యోగ, ఉపాధ్యాయూలు పాల్గోన్నారు.

# ఆర్టీసిని బలోపేతం చేస్తున్న మహాలక్ష్మి పథకం



**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆర్టీసీని బలోపేతం చేస్తునే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సోలెమాన్, ఆర్ఎం ఎస్.భవాని ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం తొర్రూరు ఆర్టీసీ డిపోను ఈడీ సోలెమాన్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఆర్టీసీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల అంకితభావంతో ప్రజా రవాణా వ్యవస్థగా ఎదిగిందన్నారు. మహాలక్ష్మి పథకం అమలు తరువాత ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా ప్రభుత్వం నుండి ప్రతీ నెల సుమారు రూ.300కోట్ల ఆదాయం సంస్థకు అందడంతో రోజువారి ఆర్థిక సమస్యలు ఎలాంటివి లేకుండా సంస్థ సాఫీగా కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు 3038 ఉద్యోగ నియామకాలతో పాటు కొత్తగా 1500కండెక్టర్ నియామకాల కోసం ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందన్నారు. త్వరలోనే ఈ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. వరంగల్ నూతన ఆర్ఎం ఎస్.భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆర్ఎం భవాని ప్రసాద్‌తో డిపో ఆవరణలో మొక్కను నాటించారు. అనంతరం డిపో మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి సమయపాలన పాటించి తమ విధులను సక్రమంగా నిర్వర్తించి డిపో అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజితరెడ్డి, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, ఏడీసీలు, డ్రైవర్లు, మెకానిక్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ''ధరల భారం'' ధూల్మిట్టలో సూడియోల బంద్




**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ఫోటో మరియు వీడియోగ్రఫీ రంగానికి సంబంధించిన ముడి సరుకుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ధూల్మిట్ట మండల ఫోటో మరియు విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శక్రవారం ఒక్కరోజు స్టూడియోలను స్వచ్ఛందంగా మూసివేసి వారి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధూల్మిట్ట మండల ఫోటో మరియు విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుంటిపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శి దాసరి పురుషోత్తం, కొండూరి తిరుపతిలు మాట్లాడుతూ, ప్రస్థుతం ఫోటో పేపర్, ఆల్బమ్ మెటీరియల్, ప్రింటింగ్ సామగ్రి, డిజిటల్ పరికరాల ధరలు అధికంగాపెరగడంతో వ్యాపారం నిర్వహించదంకష్టమౌతుందని తెలిపారు. ప్రభుత్వం సంబంధిత సమస్యలపై స్పందించి, ధరల నియంత్రణలకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట మండల ఫోటో మరియు విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుంటిపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శి దాసరి పురుషోత్తం, కొండూరి తిరుపతితో పాటుగా కార్యదర్శి నాచగోని రవి, కోశాధికారి గుంటిపల్లి సాయి ప్రకాష్, సీనియర్ నాయకులు ఎస్.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలో సరైన పోషకాలు అందితినే ఆరోగ్యవంతమైన సమాజం

### అంగన్‌వాడీ కేంద్రంలో బలమేలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాళ్ల కుంట కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలు గాడిచర్లపల్లి. బాలల ఆరోగ్యం, పోషక ఆహారంపై అవగాహన కల్పించే లక్ష్యంతో బలమేళ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న మాట్లాడుతూ పిల్లల శారిరక,మానసిక అభివృద్ధిపై అవసరమైన పోషకారహారం పై ప్రత్యేకంగా వివరించారు. అంగన్‌వాడీ సిబ్బంది పిల్లలకు సమతూల్య ఆహారం, శుభ్రత ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. బాల్యంలో సరైన పోషకాలు అందితే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం. సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాల ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లులు పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా తల్లులకు పోషకాహార వంటకాల ప్రదర్శనలు నిర్వహించారు. పిల్లలు, ఆట,పాటలు ద్వారా ఆసక్తికరంగా సందేశాలు అందించారు. ఆనంతరం పిల్లల తల్లిదండ్రులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు లలిత, వినోద, భాగ్యలక్ష్మి , అరుణ. జ్యోతి. యమున, + పాల్గొన్నారు.

## కాలువలో మునిగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఎండ వేడిమిని తట్టుకోలేక స్నానం కోసం కాలువలో మునిగి మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెందిన ప్రకాశ్‌రాథోడ్(30) జగదేవ్‌పూర్‌లో పాని పూరి బండిని నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మూడు గంటల ప్రాంతంలో పీర్లపల్లి గ్రామ సమీపంలోని కెనాల్‌లో స్నానం కోసం ఇద్దరితో కలిసి ప్రకాశ్‌రాథోడ్ కెనాల్‌లోకి స్నానం కోసం వేళ్లాడు. ఈ క్రమంలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ఆకస్మాత్తుగా కాలువలో పునిగినట్లు తెలిపారు. అతని కోసం ఆతనితో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాలించిన ఆచూకి దొరకలేదు. శుక్రవారం మధ్యాహ్నం పీర్లపల్లి గ్రామం వద్ద మృత దేహం లభ్యమైంది. బాధితుల పిర్యాధు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తుల ఆరెస్టు

**ప్రజాపక్షం/ములుగు:**పేకాట ఆడుతున్న 4గురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.3900 స్వాధీనం చేసుకున్నట్లు రెండవ ఎస్ఐలు ఉపేందర్‌రావు, చంద్రశేఖర్‌లు తెలిపారు. ములుగు మండలం పత్తిపల్లి గ్రామ ప్రాంతంలో పేకార ఆడుతున్న వారిపై ములుగు ఎస్ఐ ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 4గురిని అరెస్టు చేయగా ఇద్దరు పరార్ అయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 3900 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## గూడూరును ఎస్టి నియోజకవర్గం చేయాలి

**ప్రజాపక్షం/గూడూరు:**గూడూరు కొత్తగూడ గంగారం బయ్యారం మండలాలను కలిపి గూడూరు కేంద్రంగా ప్రత్యేక ఎస్టి నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగే నాగేశ్వరరావు దొర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గణనీయంగా ఆదివాసి జనాభా ఉన్నప్పటికి రాజకీయ ప్రాతినిధ్యం అభించకపోవడం అన్యాయమని పేర్కోన్నారు. దేశ స్వాతంతర్యం కంటే ముందే ఈ ప్రాంతంలోని ఆదివాసీలు దట్టమైన అడవుల్లో జీవనం కొనసాగిస్తూ నైజాం కాకతీయ బ్రిటిష్ పాలనలతో పోరాటాలు సాగించిన చరిత ఉన్నదని గుర్తుచేశారు.అయితేస్వాతంతర్యం అనంతరం రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఈ వర్గం తీవ్రవంగా వెనుకబడి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈనాలుగు మండలాలలో పుమారు 1.5 లక్షల ఎస్టి జనాభా ఉన్నప్పటి వారికి తగిన రాజకీయ అవకాశాలు అందడం లేదని భూములు కోల్పోవడం అక్షరాస్యత లోపం వర్షాధార వ్యవసాయం వంటి సమస్యలతో జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో రాబోయే నియోజకవర్గాల పునర్విభజనలో గూడూరు కేంద్రంగా ఎస్టి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసిల రాజకీయ సాధికారతకు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సిద్దబోయిన సంజీవ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లి సారయ్య జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు ఉపాధ్యక్షుడు పడిగె మంగయ్య తాటి సునీల్ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్ ఉపాధ్యక్షుడు సంపత్ కుమార్ కోట్టెం వజయ్య తదితరులుపాల్గోన్నారు.

## ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి

ప్రజాపక్షం, తొర్రూరు : తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని తార్నాక మర్రికృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఉద్యమకారుల సదస్సునును విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరంఅధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు వాసురెడ్డి నర్సింహారెడ్డి, బౌరిశెట్టి అల్లాబాబు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూరులో నిర్వహించిన సమావేశంలో వారితో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో వక్తలు ప్రసంగించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న, తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు అనపురం వెంకన్నగౌడ్, మండల కార్యదర్శి వేర్పుల వెంకన్న, మండల నాయకులు టి.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.